# క్షణికం

— గోలకోటి సత్యవతి



విజయవాడ స్టేషన్ కోలాహలంగా ఉంది. స్టేషనంతా దీపాలతో పట్టపగలులా ఉంది. కోణార్కలో మా అమ్మాయి వస్తున్నానని వ్రాసింది. స్టేషన్‌కి ఆదరాబాదరాగా వస్తే అరగంట లేటన్నారు. తీరికగా కర్చీఫ్ తీసి మొహం తుడుచు కొంటూ ఎంట్రన్స్ వేపు చూసేసరికి నాకన్నా కంగారుగా యూనిఫామ్‌లో పరిగెత్తుకొస్తున్న నాయుడు కనిపించాడు. ఎదురుగా వెళ్లి "డోంట్ వర్రీ భాయ్. ట్రైన్ రావడానికింకా అరగంట టైముంది" అన్నాను చొంయ్యచావి నవ్వుతూ.

"థేంక్ గాడ్ లేటయ్యానని భయపడి చచ్చాను." కరచాలనం చేస్తూ అన్నాడు.

"బైదిబై నీవెందుకొచ్చినట్లు?"

"మా కరుణ వస్తున్నానని వ్రాసింది" అన్నాను.

"వెరీ గుడ్. కరుణను చూసి చాలా కాలమయింది."

"మరి నీ ఆత్రమంతా ఎవరికోసం?" అడిగాను.

"మినిష్టర్‌గారు వైజాగ్ వెళ్తున్నారు. ఆయనతో ఐ.జి కూడా వెళ్తున్నారు. కోణార్క యిక్కడో అరగంట ఆగుతుంది." తల తిప్పి అన్నివేపులా చూస్తూ తృప్తిగా తలపంకించాడు నాయుడు, అప్పుడు చూశాను పోలీసు బందోబస్తును.

"పద కాస్త టీ తాగి అలా బెంచీ మీద కూర్చుందాం" అన్నాను టీ స్టాల్‌కేసి దారి తీస్తూ.

నుదుటి మీద చెమటను తుడుచుకుంటూ నా వెనకే వచ్చాడు టీ తీసుకొని అయిదు రూపాయల నోటు తీసి యిచ్చాను. స్టాలు వాడు 'వద్దు సార్' అని తిరిగి యిచ్చేశాడు.

"ఊఁ.... మీ పోలీసు వాళ్లతో తిరిగితే డి.పి లు బాగానే దొరుకుతాయి" అన్నాను స్టాలువాడు వినకుండా.


ముసిముసిగా నవ్వాడు నాయుడు. స్టేషన్‌కి దూరంగా ఉన్న చెట్టు క్రింద బెంచీకేసి నడిచాం.

"ఏం సంగతి యీ మధ్య బొత్తిగా క్లబ్‌కే రావడం మానేశావు" అడిగాను.

"మీకేమోయ్. యిష్టమైతే కోర్టుకి పోతారు. లేకపోతే జూనియర్లను పంపి వాయిదాల మీద వాయిదాలు వేస్తారు. ఈ లోగా నీ పార్టీగాడు ఆరిపోయి శంకరగిరి మన్యాలు పట్టేస్తాడు. కేడీ నా కొడుకులు నేరాలు చెయ్యకుండా ఒక్క రోజయినా ఆగలేరుకదా! యీ మధ్య కృష్ణలంక మర్డర్ కేసులో బిజీగా ఉన్నాలే" అన్నాడు చుట్ట వెలిగిస్తూ.

"మేమలా వాయిదాలు వేసి పార్టీలను శంకరగిరి మన్యాలు పట్టిస్తే ఎవరూ కోర్టులకే రాక పోదురు గాని నీ కేసు సంగతి చెప్పు. కాలక్షేపమన్నా అవుతుంది" అన్నాను. నాయుడు క్లబ్బుకు వచ్చాడంటే అతని చుట్టూచేరి అతను చెప్పే కేసులను ఆసక్తిగా వినడం మాకు అలవాటే. బూతుల మిళాయింపుతో నాయుడు అనర్గళంగా, రసవత్తరంగా చెప్పే కబుర్లు మాకెంతో యిష్టం. నిజం చెప్పాలంటే కొంచం వయసు మళ్లిన మాకు ఆ కబుర్లు కాస్త పసందుగానే ఉంటాయనవచ్చు.

"ఏముంది భాయ్. రంకు మొగుడితో సొంత మొగుణ్ణి చంపించిన పతివ్రతా శిరోమణి కథలే. కనకమ్మని మొగాళ్లకు మొగుడిలాంటి ఆవిడకు బక్కపీనుగ్గా ఒక మొగుడుండేవాడు. ఆవిడగారి శృంగార లీలలు విని విని విసుగెత్తి తోటి వాళ్ల వెక్కిరింతలకు బురద పాములా పౌరుషం



## షార్ట్ కట్ అదే!

షార్ట్‌కట్ అంటే ఏంటి అనుకుంటున్నారా? నాజర్ నడిగితే చెప్తాడు.... సినిమాల్లో సీరియస్‌గా కనిపించే నాజర్ నిజ జీవితంలో జోకుల పుట్ట. ఆ మధ్య వరుసగా రెండు మూడు సినిమాలకు డైరెక్షన్ కూడా చేశాడు.

ఎందుకు డైరెక్షన్ విరమించుకున్నారు? అని అడ గిన ప్రశ్నకి సమాధానంగా. ఏం సార్! నేను నాలుగు కాలాలు బ్రతకాలని మీకులేదా? డైరెక్షన్ అంటే ఏవిటనుకుంటున్నారు? మరణానికి దగ్గర దారి, ఆ 'రూట్' వొద్దనిపించింది. పాత రూట్‌లోకొచ్చేశా! అన్నాడు. (పాపం..... డైరెక్షన్ అంటే ఇదా?)

తెచ్చుకొన్నాడు. తెచ్చుకొని ఊరుకోక సినిమా కెళ్తున్నానని బయలుదేరిన పెళ్లాన్ని ఫాలో చేసి లాడ్జిలో పట్టుకొన్నాడంట. ఇదంతా నెలా రెండు నెల్ల నాటి కథ. కొంత గొడవ జరిగి మళ్లీ పతివ్రత పతిపద సేవలో కొన్నాళ్లు గడిపింది. మొన్న ఏడో తారీఖు అందరికీ తెల్లవారితే ఆమొగుడుగాడికి తెల్లారలేదు. పతివ్రతా ఆవిడ రంకు మొగుడూ పరారీలో ఉన్నారు. వాళ్లు దొరికితేనే కానీ పూర్తి కథ బయటపడదు. దొరికిన తర్వాత నీకు చూపిస్తాలే" అన్నాడు నాయుడు.

దూరంగా సిగ్నల్ కనిపించింది. ఎనౌన్సరు కోణార్క వస్తున్నట్లు ఎనౌన్స్ చేశాడు.

మా పక్కనే యిద్దరు కుర్రాళ్లు లైటు వెలుగులో గోళీలు ఆడుతున్నారు. రైలు లైటు దూరంగా కనిపించగానే వాళ్లు ఆట చాలించి అటు చూశారు. అందులో ఒకడు గబగబా ప్రక్కనే ఉన్న రాయిని తీసి రౌడీగా పట్టుకొని "ఒరేయ్ యీ రాయితో కొట్టానంటే రైలు అద్దం పిప్పి పిప్పి అయిపోవాల చూస్కో." అన్నాడు హీరోలా ఒక అడుగు ముందుకు మరో అడుగు వెనక్కు వేసి విసిరే ఫోజులో. రెండో వాడేదో అనేలోపులోనే నాయుడు ఒక్క అడుగులో ఆ కుర్రవాడి దగ్గరకెళ్లి రెండు చెవులూ పట్టి పైకెత్తాడు. కుర్రాడు కుయ్యోమన్నాడు.

"రాస్కెల్ ఆ రాయి పారేయ్." భీకరంగా అరిచాడు నాయుడు. అప్పటికే ఆ రాయి కుర్రాడి చేతిలో నుండి జారిపోయింది. లాఠీ తీసి టపటపా నాలుగు వాయించేశాడు. మొర్రో మంటూ వాళ్లిద్దరూ దూరంగా పారిపోయారు.

నాయుడి మొహం ఎర్రగా భీకరంగా మారిపోయి విపరీతమైన ఆవేశంతో రొప్పుతున్నాడు. నుదురూ బట్టతలా చెమట బొట్లు బొట్లుగా ఏర్పడినాకే బెదురు పుట్టించేలా ఉన్నాడు.

"నాయుడూ! టేకిట్ యిజీ," అన్నాను భుజం మీద చెయ్యి వేస్తూ, ఉద్రేకాన్ని ఆపుకొనే ప్రయత్నంలో ఒక్క క్షణం బెంచీ మీద కూర్చొని తల వెనక్కు వాల్చి గట్టిగా ఊపిరి పీల్చాడు. నాకు చాలా ఆశ్చర్యంగా ఉంది. ఏ విషయానికీ యింత అప్‌సెట్ కానీ వాడికి యింత చిన్న విషయానికే యీ మార్పేమిటని. వాటీజ్ ది మాటర్ మాన్" అనునయంగా అడిగాను.

నాయుడు నా వేపు తిరిగాడు. కళ్లనిండా నీళ్లు, మొహం బాగా పాలిపోయినట్లయింది. పెదాలు తడుపుకొంటూ ఉస్సురంటూ లేచి దగ్గరవుతున్న ట్రైన్ కోసం నెమ్మదిగా స్టేషన్‌లోకి బయలుదేరాడు. సాలోచనగా నేనూ అతని వెనుకే నడిచాను.

రైలు ఆగింది. మినిష్టర్‌గారిని వెతుక్కుంటూ నాయుడో పక్కకీ కరుణను వెతుక్కుంటూ నేనో పక్కకీ విడిపోయాం. కరుణనూ బాబీనీ దించి డ్రైవర్ సహాయంతో సామాన్లన్నీ కార్లో పెట్టించి కరుణను ఎక్కించి డోర్ వేశాను.

"అదేం నాన్నా! మీరు రావడం లేదూ!" అంది కరుణ.


"ఒక్క అరగంటలో వచ్చేస్తానమ్మా. నాయుడు యిక్కడే ఉన్నాడు. అతనితో కలసి వచ్చేస్తా. మీరు జాగ్రత్తగా వెళ్లండి."


"నాయుడంకుల్ ఉన్నారా! చూసి ఎన్నాళ్లో అయింది. నేను ఆగుతాను." అంటూ దిగబోయిన కరుణను వారించి "నాయుడు డ్యూటీలో ఉన్నాడు. వచ్చేటప్పుడు నేను తీసుకు వస్తాను." వాళ్లను యింటికి పంపించి తిరిగి స్టేషన్‌లోకి వెళ్లాను.

నాయుడు అలా ప్రవర్తించాడంటే తప్పక ఏదో కారణం ఉంటుంది. సహజంగా నాయుడు చాలా సౌమ్యంగా ఉంటాడు. ఉద్యోగ రీత్యా వచ్చిన హుందాతనంతో బారు మీసాలతో ఎత్తైన విగ్రహం నాయుడిది. చూడగానే బెదురు పుట్టినా మాట్లాడితే ఎంత హాస్య ప్రియుడో అర్థమవుతుంది. ముఖ్యంగా నాయుడికి పిల్లలంటే చాలా ప్రేమ. బాల నేరస్థుల పట్ల ఎంతో దయగా ప్రవర్తిస్తాడని చెప్పుకొంటారు.

స్టేషన్ చాలా గందర గోళంగా ఉంది. మినిష్టర్ గారున్న కంపార్ట్‌మెంటు దగ్గర పూల దండలతో ఖద్దరు వస్త్రదారులంతా బారులు తీరి శ్రీవారి కటాక్ష వీక్షణాల కోసం ఎదురు చూస్తున్నారు. వారింకా లోపలే మరీ ముఖ్యులెవరితోనో మంతనాలాడుతున్నట్లున్నారు. కాలక్షేపానికి స్టేషన్ కొచ్చిన వారంతా ఆ కంపార్ట్‌మెంట్ దగ్గరే మూగి ఉన్నారు. మెల్లిగా కంపార్ట్‌మెంటు తలుపులు తెరుచుకొన్నాయి. అమాత్యులు బయటికి వచ్చారు. చకచకా దండలు పడిపోయాయి. టపటపా చప్పట్లు మోగిపోయాయి. వారు సందర్శకుల నుద్దేశించి చిన్న ఉపన్యాసం యిచ్చారు. ప్రతి మాటా జోకులాగే ఉందేమో పకపకా నవ్వులు కురిసిపోతున్నాయి.

అంతలోనే ప్రక్కనే ఉన్న ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంట్ దగ్గర జనం మూగి పోవడం మొదలు పెట్టారు. మినిష్టర్‌గారి కంపార్ట్‌మెంట్ దగ్గర నుండి జనమంతా అటు పరుగు తీశారు. కంపార్ట్‌మెంట్ తలుపులు దబదబా బాదటం మొదలు పెట్టారు. సంగతేమిటో అర్థం కాని మరింత దగ్గరగా వెళ్లి అడిగాను. ఆ కంపార్ట్ మెంటులో ఎవరో ప్రసిద్ధ సినిమా తార ఉందట.





## డామినేషన్

ఇటీవలి కాలంలో సినిమాలో నటన కొత్త పుంత లు తొక్కుతోంది. ఒక నటుడ్ని మరో నటుడు డామి నేట్ చేయడం మొదలు పెట్టారు. దాంతో సన్నివేశం అర్ధం మారిపోతోంది. కుక్క వేషం వేసినప్పుడు కుక్కలా మొరగాలి. గాడిద వేషం వేసినప్పుడు గాడిదలా మొరగాలి. గ్లామరు కోసం కుక్క గాడిదలా మొరిగిం దంటే... ఫలితం శూన్యం. ఇప్పుడు సినీ ఇండస్ట్రీలో కమెడియన్ల పరిస్థితి అలాగే ఉంది. కాంపిటీషనుం డాలి డామినేషన్ పనికిరాదు అంటాడు మల్లికార్జున రావు. (ఇతన్ని డామినేట్ చేసింది ఎవరో మరి?)

మొదట ఎవరికీ తెలియలేదుగాని అలా గుర్తింపబడకుండా ఉండటం నచ్చలేదో ఏమో ఒక్కసారి కిటికీ దగ్గర కొచ్చి తళుక్కుమని మెరిసిందట. ఎవరి కంట్లోనో పడింది యింకేముంది. అరుపులు, గొడవ మొదలైంది. నాయుడు తన సిబ్బందితో అటు పరుగుతీశాడు. అంతలోనే కంపార్టుమెంటు తలుపు తెరుచుకొని చిరునవ్వుతో వయ్యారంగా నమస్కార ముద్రతో ఆ నటీమణి దర్శన మివ్వగానే తన్మయత్వంతో క్షణం నిశ్శబ్దంగా మారిపోయారు. అంతలోనే తోపిడి మొదలైంది. మినిష్టర్‌గారి దగ్గర ఉన్న జనం అక్కడ ఉండలేక నటీమణి దగ్గరకు పోలేకా గుటకలు మింగుతూ నిలబడ్డారు. పరిస్థితి అర్థమైన మినిష్టర్‌గారు లోపలికి వెళ్లిపోయారు. నటీమణి కూడా లోపలికి వెళ్లి తలుపులు వేసుకొంది. గార్డ్ విజిల్ యివ్వగానే ట్రైన్ కదిలింది.

పోలీసులకు యివ్వాల్సిన సూచనలిచ్చి టోపీ తీసి బట్టతల, మొహం తుడుచుకొంటూ, ఎదురుగా వచ్చిన నన్ను చూసి "అరే నీవింకా వెళ్లలేదూ? కరుణ రాలేదా?" అన్నాడు చుట్టూ చూస్తూ.

"కరుణ వచ్చింది. వాళ్లను పంపేసి నీ కోసమే చూస్తున్నాను."

తనవెనకే వస్తున్న డ్రైవర్‌ని జీపు దగ్గర వెయిట్ చెయ్యమని నాతో మొదట మేము కూర్చున్న బెంచీ దగ్గరకు వచ్చాడు.

"ఆ మహా తల్లి కాసేపు లోపల కూర్చో కూడదూ. అంతలోనే ఎంత చికాకు పెట్టేసింది. వెధవ క్రేజ్. ప్రజలకీ పిచ్చేమిటో అర్థం కాదు. తమ డబ్బుతోనే వాళ్లను అందలం ఎక్కిస్తారు. మళ్లీ వాళ్లే పిచ్చిగా చూడటానికి ఎగబడతారు. మేకప్ తళుకు తప్ప ఏముంది." బెంచీ వెనక్కు విశ్రాంతిగా వాలుతూ అన్నాడు నాయుడు.

"మరి మీ మినిష్టర్‌గారి సంగతేమిటో! ప్రజల ఓట్లతో కాదా ఆయన పదవిలోకి వస్త. ఆయన్ను చూడటానికీ అలాగే ఎగబడ్డారుగా! అయినా జీవితపు ఉత్తరార్థంలో అడుగు పెట్టబోతున్న మనకు ఆడవాళ్ల గురించి కుతూహలం లేకపోవచ్చు. రంగుల లోకంలో రంగు రంగుల రామ చిలుకలను చూడకుండా యువతను ఆగమంటే ఆగుతారా?"

"ఆడవాళ్లే అని ఏముందోయ్. మొన్నో హాస్య నటుడు ట్రైన్‌లో వెళ్తుంటే ఎలా తెలిసిందో జనానికి విరగబడి పోయారు. పాపం ఓ కుర్రాడికి కాలు విరిగింది. కాకపోయినా మన ఆంధ్రులంత సోమరిపోతులూ, పోచికోలు రాయుళ్లూ మరెవరూ ఉండరోయ్. అభిమాన సంఘాలు, వాళ్ల కోసం వీళ్లు కొట్టుకు చావడం వీళ్ల గొడవల్లో మధ్య మేము చావడం. ఈ దేశం ఎక్కడికి ప్రయాణం చేస్తుందో తెలియటం లేదు. యువకుల ఉత్సాహమూ, వయసూ యిలా వేస్టయి పోతుంటే జాలీ, బాధా కూడా కలుగుతాయి. అయినా తల్లి తండ్రులెలా ఊరుకుంటారో అర్థం కాదు" అన్నాడు నాయుడు.

"ఏం చేస్తారు వాళ్ల మాటేమైనా లెక్క చేస్తారా వీళ్లు. కొంత వయసు వచ్చాక నీ సంపాదనతో బ్రతుకునాయనా అని బయటకు గెంటేస్తే సరి. చచ్చినట్లు రోగాలు కుదురుతాయి. ముప్పొద్దులా కాళ్ల దగ్గరకు కంచాలు చేరుతుంటే అచ్చోసిన ఆంబోతుల్లా తిని తిరుగుతారు. సరేగాని సంగతేమిటి? అన్నాను.

"సంగతా! సంగతేమిటి?" అడిగాడు.

"అదే ఇందాక ఆ కుర్రాళ్ల మీద అంత కోపం ఎందుకు వచ్చినట్లు?"

నిట్టూర్చాడు నాయుడు. మాట్లాడకుండా ఆకాశంలోకి చూస్తూ ఉండిపోయాడు. కళ్లు మూసుకొని మళ్లీ నిట్టూర్చాడు.

"మూర్తీ" అన్నాడు వినీ వినబడనట్లు.

ఆత్రుతగా అతని ముఖంలోకి చూస్తూ ఉండిపోయాను. అక్షరాలను పేర్చుకొంటున్నట్లు మెల్లిగా మాట్లాడ సాగాడు నాయుడు. "అయిదేళ్ల క్రితం. నేనప్పుడు కాకినాడలో సర్కిల్‌గా పని చేస్తుండేవాడిని. మా అన్నయ్యను చూసి చాలా కాలమయిందని సెలవుపెట్టి ఫామిలీతో భిలాయ్ బయలుదేరాను. ఒరిస్సా దాటిన తరువాత ట్రైన్ ఎందుకో అవుటర్‌లో ఆగింది. నా కొడుకు ప్రమోద్‌కు పన్నెండేళ్లు, కూతురు అఖిలకు పదేళ్లు. వాళ్లు ప్రయాణాన్ని ఎంతో ఎంజాయ్ చేస్తున్నారు. ప్రమోద్ చాలా చురుకైనవాడు మూర్తీ. వాడికి చిన్నప్పటి నుండీ చిత్రలేఖనం ఎలా అబ్బిందో తెలియదు. ఎప్పుడూ ఏవో బొమ్మలు వేస్తుండేవాడు. పచ్చని పొలాలూ, ఎత్తైన కొండలూ, రంగు రంగుల పూలు, పిట్టలు అన్నీ వాడిని ఆకర్షించి ఆకట్టుకొనేవి. తన్మయత్వంతో ప్రకృతిని చూస్తూ వాటిని బొమ్మలుగా వేయాలని తాపత్రయ పడుతూ ఉండే వాడు. కొంచం పెద్దయ్యాక ఆర్ట్సు కాలేజీలో చేర్చి ఆ కళను అభివృద్ధి చేయాలని ఎంతో ఆశపడేవాడిని మూర్తీ" ఎంత నిదానంగా చెప్పాలనుకొన్నా నాయుడి గొంతులో వణుకు, మొఖంలో బాధా స్పష్టంగా తెలుస్తూనే ఉన్నాయి. కళ్ల నిండుగా నీళ్లు ఆపుకోలేక పోతున్నాడు. తనను తాను కంట్రోలు చేసుకోవడానికి కొన్ని క్షణాలు ఆగాడు.

"బయటకు చూస్తూ తన పుస్తకంలో వాటర్ కలర్స్‌తో ఏవో బొమ్మలు వేసుకొంటున్నాడు ప్రమోద్, అఖిల కుతూహలంగా ఆ బొమ్మల్ని చూస్తున్నది. నేనూ నా భార్య గాయత్రి మేగజైన్లు చదువుకొంటున్నాము. ఘల్లుమన్న చప్పుడూ అమ్మో అనే అరుపూ విని ఉలిక్కిపడి చూసిన మాకు రక్తపు మడుగులో కొట్టుకొంటున్న ప్రమోద్, తల పట్టుకొని కూర్చుండి పోయిన అఖిలా కనిపించారు."

వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు నాయుడు. బాధతో నా శరీరం కంపించిపోయింది. నా కళ్లు నీళ్లతో నిండినాయి. నాయుడి భుజం మీద చెయ్యి వేసి నిమరడం తప్ప ఏమీ మాట్లాడ లేకపోయినాను. కొన్ని నిముషాలు గడిచిపోయాయి.

"ఆకతాయి తనంగా పసువులు కాసుకొనే కుర్రాడు విసిరిన రాయి నా ప్రమోద్ కళ్లను బలి తీసుకొంది మూర్తీ అంత చురుకైన కుర్రాడు ఎంతో వృద్ధిలోకి వస్తాడనుకొన్న నా కొడుకు శాశ్వతంగా గుడ్డివాడైపోయాడు మూర్తీ." హృదయ విదారకంగా ఏడుస్తున్నాడు నాయుడు. గొంతులో ఏదో అడ్డు పడి నట్లు నొప్పిగా ఉంది నాకు. గుండెలు పిండే బాధ.

"మరిప్పుడు నీ భార్యా పిల్లలు ఎక్కడ ఉన్నారు."

"ప్రమోద్ హైద్రాబాద్ బ్లైండ్ స్కూల్లోను అఖిల వాళ్ల అమ్మమ్మ దగ్గర ఉన్నారు."

"మరి నీ భార్య?"

చచ్చిపోయింది మూర్తీ ఒకే కొడుకు గుడ్డి బ్రతుకు చూడలేక బెంగతో చచ్చిపోయింది. చల్లగా సాగుతున్న సంసారం ఎవరో శపించినట్లు ముక్కలైపోయింది. మూర్తీ యీ వంటరి తనం, దారుణమైన యీ జ్ఞాపకాలు సృష్టించే నరకాన్నుండి తప్పించుకోవడానికే నేనెప్పుడూ బిజీగా ఉంటాను. నవ్వుతూ నవ్విస్తూ ఉంటాను." ❋